నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
శనివారం,26 మే 2018 8పేజీలు

# ఆశయాలకు అనుగుణంగా...



కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కాకినాడ జెఎన్‌టియుకె యూనివర్శిటీ మలేషియాకు చెందిన లింకన్ యూనివర్శిటీ కాలేజీ (ఎల్‌యుసి)తో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి & యువజనుల శాఖా మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గారు, మచిలీ పట్నం ఎంపి శ్రీ కొనకళ్ల నారాయణరావు గార్ల సమక్షంలో మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్శిటీ ప్రాంగణంలో ది.25.05.2018 శుక్రవారం ఉదయం అంతర్జాతీయ స్థాయిలో విద్యనందించేలా జెఎన్‌టియుకె అధికారులు పలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి ఎంఓయు కుదుర్చుకున్నారు. జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్. రామకృష్ణారావు, లింకన్ యూనివర్శిటీ కాలేజీ సిఇఓ & వైస్ ఛాన్సిలర్ డా.అమియా భామిక్, జెఎన్‌టియుకె రిజిస్ట్రార్ ప్రొ.వివి.సుబ్బారావులు పాల్గొని ఎంఓయు పత్రాలపై సంతకాలు చేసి మార్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ మరియు సాంకేతిక రంగంలో విజ్ఞానం, నైపుణ్యాన్ని బీపంచుకునేందుకు ఎల్‌యుసి యూనివర్శిటీ జెఎన్‌టియుకెకు సహకరించడం అభినందనీయమన్నారు. సమాచార మార్పిడి, డేటా మరియు వనరుల వినియోగం, పరిశోధనలు, స్టూడెంట్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్‌ల నిర్వహణ ద్వారా విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించవచ్చునన్నారు. జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు మాట్లాడుతూ ఇరు యూనివర్శిటీలు సంయుక్తంగా పిహెచ్‌డి ప్రోగ్రాం నిర్వహించేలా, పోస్ట్ డాక్టోరల్ ఫెలోస్ రీసెర్చ్ వర్క్ చేసుకునేలా, యుజి & పిజి కోర్సులలో ట్విన్నింగ్ ప్రోగ్రామ్స్‌ను, ఫ్యాకల్టీ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్‌లను నిర్వహించేలా విధి విధానాలు రూపొందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ.వి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి 24/7
తూర్పుగోదావరి
శనివారం 26-5-2018
EAST GODAVARI
గరిష్టం 39.0 / కనిష్టం 27.0

# మలేషియా వర్సిటీతో జేఎన్‌టీయూకే ఒప్పందం



ఎంవోయూ పత్రాలు మార్చుకుంటున్న జేఎన్‌టీయూకే రిజిస్ట్రార్ సుబ్బారావు, లింకన్ వర్సిటీ వీసీ అమియా భామిక్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మలేషియాకు చెందిన లింకన్ యూనివర్సిటీ కళాశాలతో జేఎన్‌టీయూ-కాకినాడ ఒప్పందం కుదుర్చుకుంది. మచిలీపట్నంలోని కృష్ణా వర్సిటీలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూకే ఇన్‌చార్జ్ వీసీ రామకృష్ణారావు, రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు, లింకన్ వర్సిటీ వీసీ డాక్టర్ అమియా భామిక్‌లు ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ ఎంవోయూ ద్వారా సమాచార మార్పిడి, డేటా, వనరుల వినియోగం, పరిశోధనలు, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంతో పోస్ట్ డాక్టోరల్ ఫెలోస్ రీసెర్చ్ వర్క్ వంటివి చేసుకునే వీలు కలుగుతుంది. కార్యక్రమంలో మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.